ప్రజాశక్తి





సోమవారం 13 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కొండలు తరిగిపోతున్నాయ్


గన్నవరంలో క్వారీ

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం మండలంలో కొండలు తరిగిపోతున్నాయి. గొల్లనపల్లి ఏరియాలో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా జరుగుతోంది. జగనన్న ఇళ్ల పేరుతో కొండపావులూరు, పురుషోత్తపట్నం, సూరంపల్లి ఏరియాలో కొండలను గుండు కొట్టేస్తున్నారు. మైనింగ్ అధికారులు చూద్దామన్నా కనిపించడం లేదు. మైనింగ్ క్వారీలు కొల్ల కొడితే కోట్లు గడించొచ్చు. ప్రకృతి సంపదను దోచేసినా ఎవ్వరూ అడగరు. పెద్దోళ్ల సహకారముంటే అధికారులు కూడా అటువైపు చూడరు. అవకాశం చిక్కినంత దోచుకోవచ్చు. కొద్ది రోజులుగా గన్నవరం ప్రాంతంలో వినిపిస్తున్న మాట. మండలంలోని గొల్లసపల్లి, కొండపావులూరు, పురుషోత్తపట్నం, గోపవరపుగూడెం గ్రామాల్లో వందల ఎకరాల్లో క్వారీలున్నాయి. కొన్నేళ్లుగా గుత్తేదారులు క్వారీలు కొల్లగొట్టారు. ఐదు హెక్టార్లు అనుమతులు తీసుకోవడం పది హెక్టార్లు తవ్వేసుకోవడం జరుగుతోంది. మైనింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి ఇష్టానుసారంగా క్వారీ సంపదను కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. కొండల పక్కనే ప్రభుత్వ పట్టా భూములు తక్కువ రేటుకు కొనుగోలు చేసి తవ్వేశారు. పెద్ద గోతులు పెట్టడంతో పశువులు వాటిలో పడి ప్రమాదాలకు గురౌతున్నాయి. మైనింగ్ నిబంధనలు తుంగలో తొక్కి భారీ గోతులు పెట్టి రజ్జీసును తవ్వుకుని పోతున్నారని చెబుతున్నారు. రూ.లక్షల్లో సొమ్మును సంపాదిస్తున్నారు . గుత్తేదార్లు ఆడి ంది ఆట పాడింది పాటగా మారింది. అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపాల్సిన రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోలేదనే వాదనుంది. గొల్లనపల్లిలో కొండలు కొల్ల గొడుతున్నార ని , దీనిపై జిల్లా మంత్రులకు ఫిర్యాదు చేశామని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి . గౌసాని చెప్పారు.

మందకండెం భూములపై కన్ను

మండలంలోని గొల్లనపల్లి, చిక్కవరం , మెట్లపల్లి కొండలకు మధ్యలో మందకండెం భూములు 500 ఎకరాలున్నాయి . మెట్లపల్లి వైపు కొండగట్టు మరో 300 ఎకరాలుంది . ఈ భూములు లీజుకు తీసుకున్న గుత్తేదారు తవ్వడానికి ప్రయత్నిస్తే గ్రామస్తులు గొడవ చేయడంతో ఆగిపోయారు. ప్రకృతిని ధ్వంసం చేయొద్దని స్థానిక రైతులు పట్టుబట్టారు. గుత్తేదారు సదరు భూముల్ని విజయవాడలోని కార్పోరేట్ వ్యక్తులకు విక్రయించినట్లుగా చెబుతున్నారు. కొండల్ని తవ్వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. అదే విధంగా ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాలను ధ్వంసం చేసి అందులో నుంచి రోడ్డు వేసి క్వారీ తవ్వకాలకు మెగా కనస్ట్రక్షన్ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. ఎవరికి వారు తమ ఇష్టం వచ్చినట్లుగా క్వారీలు తవ్వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వంలోని ఓ ప్రముఖ వ్యక్తి రంగంలోకి దిగుతున్నారని తెలుస్తోంది . మైనింగ్ క్వారీ తవ్వకాల్లో వాటాలు తీసుకుంటే రూ.కోట్లు జేబులోకి వస్తాయని భావిస్తున్నారట. ఇసుక తర్వాత అధిక ఆదాయం వచ్చేది క్వారీల్లోనే. గన్నవరం పరిసర గ్రామాల్లో ఉన్న క్వారీలను కొల్లగొట్టేందుకు చాపకింద నీర ఎలా ఏర్పాట్లు చేసుకుంటున్నారని చెబుతున్నారు. మైనింగ్ అధికారులు కూడా ఒకే చెప్పడంతో క్వారీ తవ్వకాలు చేపడతారని తెలుస్తోంది. మండలంలోని గోపవరపుగూడెం, కొండపావులూరు గ్రామాల్లోని కొండల్లోకి దిగి ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. అయితే పంచాయతీలకు రూపాయి ఆదాయం కూడా రాకపోవడంతో సర్పంచులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కనీసం గ్రామంలో రోడ్లు పోసుకోవడానికి గ్రావెల్ ఇవ్వమని అడిగిన మైనింగ్ అధికారులు ముందుకు రావడం లేదని సర్పంచులు చెబుతున్నారు.



మాట్లాడుతున్న హరిబాబు

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ : హరిబాబు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఏప్రిల్ ఐదో తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు కోరారు. ఎపి రైతు, కౌలురైతులు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో మచిలీపట్నం జ్యోతిభా పూలే విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సదస్సు జరిగింది. ఎపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంపదనంతా పెట్టుబడిదారులు, కార్పోరేట్లకు దోచిపెడుతోందన్నారు. దేశ ప్రజలపై మరింత పన్నుల భారం మోపడంతో, మధ్యతరగతి, సామాన్యప్రజలు జీవించలేని స్థితికి నెట్టివేయబడుతున్నారన్నారు. గత 7 దశాబ్దాలుగా దేశప్రజలు నిర్మించుకున్న నవరత్నాలుగా పేరు గాంచిన ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ బ్యాంకులను, ప్రపంచంలోనే అతిపెద్దదిగా పేరుగాంచిన రైల్వేను, విద్యార్థులు ఆడుకునే మైదానాల వరకు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం బరి తెగించిందన్నారు. ప్రభుత్వరంగ ఆస్తులను తెగనమ్మటమే కాకుండా కార్మికుల హక్కులను కాలరాస్తూ 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను, ఉద్యోగులకు భద్రత లేకుండా చేస్తోందన్నారు. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయరంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టి రైతులను భిక్షగాళ్ళుగా మారుస్తోందన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వందలాది మంది రైతాంగం ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అయినా కేంద్రానికి ఏమాత్రం కనికరం లేకుండా పోయిందన్నారు. నల్ల చట్టాలు రద్దు ఆందోళన సందర్భంగా కేసులు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధిహామీ చట్టాన్ని ఉసురు తీయడానికి పూనుకుందన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక, మతోన్మాద, నియంతృత్వ బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పకపోతే ఈ దేశ (మిగతా 6లో)

మిల్లర్ల అవకతవకలపై నిరంతర పర్యవేక్షణ

- ఇప్పటి వరకు 1.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రూ.220 కోట్లకు రూ.91.95 కోట్లు చెల్లింపు
- సివిల్ సప్లై ఎన్‌టిఆర్ జిల్లా మేనేజర్ శివరామమూర్తి





ప్రజాశక్తి-విజయవాడ: ధాన్యం సేకరణ ముగింపు దశకు చేరుకున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ పి శివరామమూర్తి తెలిపారు. జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని గణపవరం, గొట్టిముక్కల, రాఘవాపురం, కీసర తదితర గ్రామాల్లో ఖరీఫ్ దిగుబడి చాలా ఆలస్యం అవుతుందని, ఈ గ్రామాల్లోని సుమారు ఐదారు వందల ఎకరాల్లోని పంట దాదాపుగా 1500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల అనుమతి మేరకు కొనుగోలు చేయాల్సి ఉంటుందని సివిల్ సప్లై మేనేజర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం సేకరణ దాదాపుగా పూర్తి అయిందని ఆయన వివరించారు. గడిచిన ఈ ఖరీఫ్ కాలంలో దిగుబడి ఎకరాకు 40 బస్తాల చొప్పున వచ్చిందని అన్నారు. సేకరించిన ధాన్యం మొత్తాన్ని మిల్లర్లకు తరలించడం, వచ్చే మార్చి చివరి నాటికి ధాన్యాన్ని మొత్తాన్ని మిల్లింగ్ చేయించి, తద్వారా వచ్చిన బియ్యాన్ని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సిడబ్ల్యుసి), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్‌డబ్ల్యుసి) గోడౌన్స్‌లో భద్రపరిచి, నిల్వ చేసిన బియ్యాన్ని మొత్తాన్ని సివిల్ సప్లై శాఖకు, హాస్టల్స్, మిడ్డేమీల్స్, ఐసిడిఎస్ కేంద్రాలకు వచ్చే ఏడాదంతా సరఫరా చేయడం జరుగుతుందని మేనేజర్ వివరించారు. నిర్దేశించిన లక్ష్య కనుగుణంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణ, దాని లక్ష్యం, మిల్లింగ్ తదితర అంశాలపై ప్రజాశక్తికి సివిల్ సప్లై మేనేజర్ ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: ప్రస్తుతం సేకరించిన ధాన్యం మొత్తాన్ని ఎక్కడ నిల్వ చేస్తారు?

జవాబు: రైతుల నుంచి ఆర్‌బికెల ద్వారా సేకరించిన ధాన్యం మొత్తాన్ని జిల్లాలో ఉన్న రైస్ మిల్లులకు తరలించడం (మిగతా 6లో)


పుస్తక మహోత్సవంలో స్టాల్‌ను సందర్శిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సందడిగా పుస్తక మహోత్సవం

నేడు పుస్తక ప్రియుల పాదయాత్ర

... వార్తలు మెయిన్, టబ్లాయిడ్ 8వ పేజీలో

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : పేర్ని నాని

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : క్షేత్రస్థాయిలో మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న సైన్యాన్ని వ్యవస్థీకతం చేయడమే కన్వీనర్లు గృహ సారథుల ప్రధాన ఉద్దేశమని మాజీ మంత్రివర్యులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. ఆదివారం ఉదయం విజయవాడ రోడ్డులోని గోల్డ్ కన్వెన్షన్ హాల్లో ఆయన మచిలీపట్నం నియోజకవర్గ అర్బన్ రూరల్ పరిధిలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని వారికి దిశానిర్దేశం కల్పిస్తూ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ముఖ్యమంత్రి ఆలోచనలను, ఆశయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అలుపే ఎరుగక పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో చూడాలని కోరారు. గ్రామ,వార్డు సచివాలయాల్లో యాభై ఇళ్లకు ఇద్దరు చొప్పున రాష్ట్రంలోని 15 వేల గ్రామాల్లో 5.2 లక్షల మంది గృహసారథులు, వీరి సమన్వయం కోసం మరో 45 వేల మంది కన్వీనర్లను వైసిపి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించారన్నారు. ప్రతి వాలంటీరు తమ పరిధిలోని 50 కుటుంబాలను ఆప్యాయంగా పలకరించాలన్నారు. పార్టీ తరపున నియమితులైన కన్వీనర్లు, గహ సారథులు అంతా వాలంటీర్లతో సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, మండల కన్వీనర్ గూడవల్లి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ పేర్ని నాని

నాగరాజు(జీయన్నార్) టౌన్ కన్వీనర్లు చిటికెన నాగేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జ్ లు,పట్టణ వైసిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

ఎయిమ్స్‌లో గుండె వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి నాగాయలంక : ప్రతిష్ఠాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్ వైద్య విజ్ఞాన కేంద్రంలో గుండె వైద్య విభాగాన్ని తక్షణం ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన నాగాయలంక లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గుంటూరుజిల్లా మంగళగిరిలో నెలకొల్పిన ఏయిమ్స్ హాస్పిటల్ నందు తక్కువగా ఖర్చుతో నిష్టాతులైన వైద్యులతో వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అయితే గుండె వైద్యావిభాగం లేక పోవడం వలన ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తు ఆర్థికంగా నష్ట పోతున్నారన్నార. కేంద్ర ప్రభుత్వం తక్షణం ఎయిమ్స్ లో అన్ని అంగులతో గుండె వైద్య విభాగాన్ని ఏర్పాటుచెయ్యాలని నాగాంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సండేస్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడివాడ : దేవుడు మనకు ఇచ్చిన దాంట్లో, కొంత భాగం తిరిగి దేవుడికి ఇవ్వడం ఎంతో శ్రేష్టకరమని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఆదివారం గుడివాడ సిఎస్ఐ చర్చిలో కతజ్ఞతార్పణల పండుగలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న సిఎస్ఐ బిషప్ తంటేపూడి జార్జి కొర్నిలియస్‌తో కలిసి చర్చిలో నిర్వహించిన కతజ్ఞతార్పణ ప్రార్థనల్లో ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొన్నారు. అనంతరం చర్చి ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే కొడాలి నాని సందర్శించి, చర్చ్ ప్రాంగణ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న సండే స్కూల్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొడాలి నాని, బిషప్ కొర్నేలియాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్లు , కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : నందమూరి తారకరామారావు స్టేడియం ఆధ్వర్యంలో కీర్తిశేషులు పర్వతనేని జగన్మోహన రావు వర్ధంతి సందర్భంగా ఆదివారం 10కె రన్ పోటీలు నిర్వహించారు. సుమారు 700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమ ముఖ్య అతిధిగా పాల్గొన్న సి.ఐ. కె. గోవింద రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను చదువులోనే కాకుండా క్రీడలలో కూడా ప్రోత్సహించాలని, ప్రతి విద్యార్థి కూడా చదువుతో పాటు తనకి ఇష్టమైన క్రీడను ఎన్నుకొని శిక్షణ తీసుకొని ప్రావీణ్యం పొంది మంచి క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యకమ్రంలో స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు (చంటి), సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, నెరుసు శేషగిరి రావు, దొప్పలపూడి రవి కుమార్ గారు, జీవిత సభ్యులు పిన్నమనేని వెంకట రామయ్య, దావులూరి సురేంద్ర, యస్. దుర్గా ప్రసాద్, స్కూల్ పి.ఇ.టీలు, పీ.డి.లు, స్టేడియం సిబ్బంది, మరియు కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకులు వందల సంఖ్యలో హాజరయ్యారు. అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవడానికి మూడు కౌంటర్లు, తమకు అనువైన కంపెనీ ఉద్యోగాన్ని ఎన్నుకోవడానికి ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన ఈ మెగా జాబ్ మేళా సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు వెంటనే అపాయిం ట్మెంట్ లెటర్లు ఇచ్చారు. గుడివాడ నియోజకవర్గమే కాకుండా చుట్టు పక్కల ఉన్న నియోజకవర్గాలలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వెనిగండ్ల ఫౌండేషన్ నిర్వాహకులు ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు



చేశారు. గుడివాడ పట్టణం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు రాకపోకలు సాధించేందుకు వాహనాలు ఏర్పాటు చేశారు. నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడు ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా వెనుకబడి ఉన్న గుడివాడను అభివద్ధి పదం వైపు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము తెలిపారు.

మత్తు పదార్ధాలకు యువత బానిస : టిడిపి



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి నిరుద్యోగ ఉపాధి లేక జీవనభతి లేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, అందుకు నిదర్శనమే చల్లపల్లిలో తాజాగా పట్టుబడిన గంజాయి లాంటి పదార్థాలు అని టిడిపి నాయకులు విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ గతంలో కూడా నియోజకవర్గంలో 400 కేజీల దాకా గంజాయిని పట్టుకున్నారని నియోజకవర్గంలో ఎక్కడ నుండి మత్తు పదార్థాలు రావాలన్నా అమ్మాలన్న అవి వైసిపి నాయకుల కనుసన్నలోనే జరుగుతున్నా యన్నారు. గంజాయి వివిధ మత్తుపదార్థాలకు కేరాఫ్ అడ్రస్‌గా నియోజకవర్గ మారిందన్నారు. వైసిపి నాయకులు తయారు చేస్తున్న చీఫ్ లిక్కర్ మద్యం పేదల పాలిట ప్రాణాంతకంగా మారిందన్నారు. గతంలో హైదరాబాద్ సికింద్రాబాద్ లాంటి నగరాల్లో ఈ మత్తు పదార్థాలు పట్టుకునేవారని దానిని పేపర్లలోనూ టీవీలలో చూసేవారమని కానీ ఇప్పుడు నియోజకవర్గంలోని పల్లెల్లో కూడా దర్శనమిస్తున్నాయి అన్నారు. ఈ పాపం ఎవరిదో ప్రజలు ఆలోచించాలని అవసరమైతే దీనిని సాక్షాదారాలతో సహా రుజువు చేస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, బర్మా శ్రీనివాసరావు, పుల్లగోరు రాజేంద్ర రావు, ఎలవర్తి చిన్న గోసాల బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కొడాలిని కలిసిన చెస్ క్రీడాకారిణి ప్రత్యూష



ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక రాజేంద్ర నగర్‌లోని ఎమ్మెల్యే కొడాలి నాని స్వగృహంలో ఆదివారం ఇంటర్నేషనల్ చదరంగ గ్రాండ్ మాస్టర్ బి ప్రత్యూష, ఆమె కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఆడనున్న ఇంటర్నేషనల్ టోర్నీల వివరాలను ప్రత్యూష ఎమ్మెల్యే నానికు వివరించారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ చదరంగ పోటీల్లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించిన తాను మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రత్యూష ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రతిభ కలిగిన ప్రత్యూష లాంటి క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యతని నాని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిను, గ్రాండ్ మాస్టర్ ప్రత్యూష కలిసేలా అపాయింట్మెంట్ తీసుకొని ప్రభుత్వం తరపున ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొడాలి నాని హామీ యిచ్చారు. ప్రత్యూష కుటుంబ సభ్యులు రవితేజ, మాజీ కౌన్సిలర్ వంగలపూడి కనక బాబు, వైసీపీ యువనేత బాలు పాల్గొన్నారు.

గుడివాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-గుడివాడ : 21వ వార్డు మందపాడు ఏరియాలో ఆదివారం 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మందపాడు స్థానిక ప్రజానీకంతో మమేకమవుతు రావి వెంకటేశ్వరరావు ఆ ఏరియాలో విస్తతంగా పర్యటించారు. అనంతరం రావి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పన్నుల దోపిడీని వివరిస్తూ, టిడిపి సంక్షేమ పాలన ఎలా ఉంటుందో తెలియజేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఈ సందర్భంగా రావి హెచ్చరించారు. ముందుగా పండియ్య వీధిలోని ఎన్టీఆర్, జోన్నలగడ్డ అజయ్ కుమార్ విగ్రహాలతో పాటు పార్క్ సచివాలయం ఆవరణలోని డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, టిడిపి నేతలు నాగరాజు, పోలాసీ ఉమా, ప్రభాకర్, రమేష్ చౌదరి, సిహెచ్ దేవేంద్రుడు, కె. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేద కళాకారులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : వృద్ధాప్యంలో ఉన్న కళాకారులకు మచిలీపట్నం శ్రీ దుర్గా మల్లేశ్వరి కళాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం మచిలీపట్నంలో న్యాయవాది లంకిశెట్టి బాలాజీ చేతుల మీదుగా అందజేశారు. నాటక రంగంలో పేరు సంపాదించి వృద్ధాప్యంలో ఉన్న చిన్నాపురం చెందిన నటి పిట్టు నిర్మల, మచిలీపట్నం చెందిన నటి సిద్ధాబత్తుల నాగమల్లేశ్వరి, గుడివాడకు చెందిన డోలక్ వాయిద్య కారుడు పడాతి గోపి శర్మ, మచిలీపట్నంకు చెందిన నటుడు మహమ్మద్ బేగుకు వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.దుర్గా మల్లేశ్వరి కళాపీఠం అధ్యక్షులు విశ్రాంత రిజర్వ్ ఎస్.ఐ చలమలశెట్టి గాంధీ, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పైడిపాటి రాందేవ్, కె. ఎస్. ఆర్. మూర్తి, పెనుమాక కమలాకర్ వెయ్యి రూపాయలు చొప్పున నటులకు కళాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కళాకారులకు పెన్షన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. అంతరించిపోతున్న కలలు వలన కళాకారులకు వత్తి తగ్గిపోయిందని, కళాకారులను కళలు మీద ఆధారపడిన వారిని గుర్తించి ప్రభుత్వపరంగా పెన్షన్లు ఇళ్లస్థలాలు అందజేయాలని బాలాజీ జిల్లా కలెక్టర్ నీ కోరారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ కేలండరును ఆదివారం మండల పరిధిలోని గోల్డ్ కన్వెన్షన్ హాలు వద్ద మాజి మంత్రి పేర్ని నాని ఆవిష్కరించారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పుట్టి రత్నం, ఉపాధ్యక్షుడు కలపాల దినేష్ తేజ, కోశాధికారి యడ్ల నాగరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి విజయ్ నాయక్, జిల్లా నాయకులు రఘు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశకి-చల్లపల్లి : పేదలకు అండగా నిలిచే పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ చల్లపల్లిలోని నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి నెలా స్థానిక కోమలానగర్, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక నివసించే ఎస్టీలు, చిత్తుకాగితాలు ఏరుకుని జీవించే పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులను ఐవీఎం ఆధ్వర్యంలో అందచేస్తున్నారు. శనివారం సాయంత్రం 70 మంది పేదలకు రూ.1.20 లక్షల విలువైన బియ్యం, సరుకులను డా వేములపల్లి సురేష్.. రోజా దంపతులు అందచేశారు.



సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జాతీయస్థాయి అవార్డు గ్రహీత శ్రీధర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే సౌమ్య కార్యాలయంలో తెదేపా శ్రేణులతో కలిసి ఆత్మ నిర్భర్ భారత్ వికాస్ రత్న జాతీయస్థాయి అవార్డు గ్రహీత రామిరెడ్డి శ్రీధర్ ను (ఎల్ఐసి) మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పర్యావరణ ప్రేమికులు రామిరెడ్డి శ్రీధర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులుగా ఆయన ఎన్నో ఎనలేని సేవలను అందిస్తున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని అన్నారు. ఆయన జాతీయ స్థాయిలో ఆత్మ నిర్భర్ భారత్ వికాస్ రత్న అవార్డు కేంద్ర మంత్రి చేతుల మీదగా అందుకోవటం అది మన నియోజకవర్గ ఓటరుగా ఉండటం చాలా గర్వకారణం అన్నారు. పెద్ద పెద్ద వక్షాలకు,చెట్లకు నష్టం కలిగించే విధంగా వ్యాపార సంస్థల ప్లాస్టిక్, ఐరన్ రేకులను ఎక్కడికక్కడ తొలగిస్తూ చెట్లకు సైతం ప్రాణం ఉందనే విషయాన్ని ప్రజలకు తెలియపరచాలని ఆయన పడే తాపత్రయం ప్రత్యేక అభినందనీయం,ప్రతి ఏటా రంగురంగుల వినాయక బొమ్మలను ప్రోత్సహించకుండా, వినాయక చవితి పండుగను ఒక మంచి వాతావరణంలో జరుపుకోవాలని స్వచ్ఛందంగా వేల మట్టి విగ్రహాలను ఉచితముగా ప్రజలకు అందజేయడం ఆయన మంచితనానికి మారుపేరు అని తెలిపారు.పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీధర్‌ను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెయిన్ బజార్ లోని వినాయకుని దేవాలయం వద్ద రామిరెడ్డి శ్రీధర్ ని లైన్స్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు.జిల్లా పర్యా



వరణ పరిరక్షణ సమితి అధ్యక్షులుగా ఆయన ఎన్నో ఎనలేని సేవలను అందిస్తున్న రామిరెడ్డి శ్రీధర్ కు అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ గోపు సుబ్రహ్మణ్యం, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ యర్రం రెడ్డి గాంధీ, కాపా రవీంద్ర , ట్రెజరర్ పబ్బతి నరేంద్ర, నాలుగో , చల్ల వెంకట నాగ గాంధీ, గోపు లక్ష్మీనారాయణ , రఘురామ రెడ్డి పాల్గొన్నారు.



డార్విన్ కు నివాళి

ప్రజాశక్తి- తిరువూరు : జీవ పరిణామ సిద్ధాంతం ద్వారా జీవు ల ఆవిర్భావానికి సంబంధించి ప్రాచు ర్యంలో ఉన్న విశ్వాసాలను పటాపం చలు చేసిన ఘనత ఛార్లెస్ డార్విన్ కు దక్కుతుందని జనవిజ్ఞానవేదిక(జెవివ ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ అన్నా రు. ఆదివారం తిరువూరులోని సిద్దార్ధ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యం లో డార్విన్ జయంతిని నిర్వహించి ఆ యన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసంద ర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో డార్విన్ జీవిత విశే షాలను విద్యార్థులు తెలుసుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో జెవివి మండ ల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్, జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉప్పలపాటి చక్రపాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హిందీ పరీక్షలు

ప్రజాశక్తి -తిరువూరు : దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై వారు నిర్వహించే పరిచయ, ప్రాథమి క, మద్యమ, రాష్ట్ర, ప్రవేశిక పరీక్షలు తిరువూరు సర్వోదయ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈపరీక్ష లకు వివిధ మండ లాల నుంచి 156 మంది హాజరయ్యా రని పరీక్షల నిర్వహణ అధికారి రమణ మూర్తి తెలిపారు. ప్రధమ శ్రేణి హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ పర్యవేక్షిం చారు.

బహుమతులు అందజేత



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : పవిత్ర ఖురాన్ బోధనల ద్వారా జీవితంలో సాఫల్యత లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటిస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె . ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ పెర్కొన్నారు . ఆదివారం ఉదయం విజయవాడ ఆటోనగర్ టెక్నీషియన్స్ హల్ లో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఖురానిక్ స్టడీస్ 8 వార్షిక ఖురాను కంఠస్త పోటీల ఫైనల్ కార్యక్రమాన్ని అయన లాంఛనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఖురానిక్ స్టడీస్ చైర్మన్ మొహమ్మద్ దావూద్ అద్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ మరుతున్న సాంకేతిక పరిజ్ఞానం తో అనేక ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరిగికా అరచేతితో ఇంటర్నెట్ వచ్చేసాక విద్యార్థిని విద్యార్థులు వాటికి బానిసైపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు . పర్యవసానంగా నైతిక విలువల పతనం ప్రారంభమయ్యిం దన్నారు. సమాజంలోని బాంధవ్యాలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. అనేక రుగ్మతలకు పరిష్కారము వున్న దివ్య ఖురాన్ ను ఆశ్రయించాల్సిన అవసరం ఉందన్నారు. యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఖురానిక్ స్టడీస్ ఈ తరుణంలో గురుతర బాద్యతను తీసుకుని 8 ఏళ్ళుగా పవిత్ర ఖురాను కఠస్తం పోటీలను నిర్వహించటం అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లల నుంచి ఫైనల్‌కు వచ్చిన విద్యార్థులలో ప్రతిభకనపర్చిన వారికి నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అద్యక్షులు రఫీక్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-విజయవాడ : పుస్తక పఠనంతో ప్రతి ఒక్కరూ తమ ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసుకోవచ్చునని గ్రంథాలయ అధికారి కె రమాదేవి అన్నారు. ఆదివారం స్థానిక ఠాగూర్ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గ్రంథాల యాలను ఆలంబనగా చేసుకొని పుస్తక పఠనం ద్వారా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు. భారత రాజ్యాంగ రచనకు ఆయన చేసిన గ్రంథ పఠనం ఎంతగానో తోడ్పడిందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాల యాలను వినియోగించుకొని పుస్తక పఠనం ద్వారా విజ్ఞాన వంతులు కావాలని కోరారు.ఠాగూర్ గ్రంథాల యంలో నిర్వహిస్తున్న పుస్తక పఠనం కార్యక్రమానికి తల్లిదండ్రులు తమ చిన్నారులను



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

హాజయ్యేలా శ్రద్ధ తీసుకొని వారి వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది డి రమేష్, బిడిసి నిర్వహకులు జి ఝాన్సీ, భగవత్‌గీత, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



జగనాసుర రక్త చరిత్ర'

పుస్తకం విడుదల

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : వివేకా హత్య కేసులో పూర్వాపరాలను సమగ్రంగా వివరిస్తూ 'జగనాసుర రక్త చరిత్ర బహిరంగం' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, రాష్ట్ర పరిశీలకులు యం. దారు నాయక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జువ్వా రామకృష్ణలు విడుదల చేశారు. గొల్లపూడి పార్టీ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఉమా మాట్లాడుతూ లోకేష్ బాబు యువగళం పాదయాత్ర మన జిల్లాలో వస్తుందని,ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావాలని ఉమా కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇళ్ల కాలిపోయిన సర్వం కోల్పోయిన ఉలవలపూడి మేరి కుటుంబానికి బైబిల్ ఓపెన్ యూనివర్శిటీ ఇండియా ఇంటర్ నేషనల్ సిబిటి నందిగామ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. పాస్టర్ల సంఘం నందిగామ మండల అధ్యక్షులు బి.పరిశుద్ధరావు, కె.మదుబాబు, ఆనంద్, ఆదాం తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న దృశ్యం

ముంగి పుల్లమ్మకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని రెండో వార్డ్ చెరువు బజార్లో ముంగి పుల్లమ్మ సంస్మరణ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెకంటి జీవరత్నం పాల్గొన్నారు. స్థానిక రెండో వార్డ్ లో ముంగి వెంకటేశ్వర్లు మాతృమూర్తి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యాలరావు, వెంకయ్య పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్‌కు మిర్చి తెగులు నివారణా మందులు

- రైతుల తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి- నందిగామ : మిరప పంటకు కొన్నాళ్లుగా పడుతున్న చీడతో రైతులు విలవిలలాడుతుంటే ఇదే అదునుగా పురుగు మందులకు కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులను నిలవునా దోచుకుంటున్నారు. మిరప పంటకు సోకుతున్న నల్లతామర, ఆకు ముడత నివారణకు కొన్ని మందులు ప్రస్థుతం బాగా పని చేస్తున్నాయి. పంటను కాపాడుకునేందుకు రైతులు ఈ మందుల కోసం పోటీ పడి కొంటున్నారు. ఇదే అవకాశం చేసుకుని కొంత మంది డీలర్లు మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఎంఆర్‌పి ధరతో సంబంధం లేకుండా తాము చెప్పినందత చెల్లిస్తేనే మందును ఇస్తామంటూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారు. అప్పులు చేసి మరీ ఈ పురుగు మందులను కొనుగోలు చేస్తూ రైతులు నష్టపోతునాఒ్నరు. జిల్లాలో ప్రతి యేటా 45 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాల్లో సుమారు 24 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. మిర్చి పంటకు డిమాండ్ ఉండటంతో ఈ ఏడాది మరింత మంది రైతులు మిర్చి సాగు చేయటానికి



ముందుకు వచ్చారు. అదిక డబ్బులుచెల్లించి మరీ కౌలు భూములు తీసుకుని మిరప సాగుచేస్తున్నారు. మిరపకు కొన్నాళ్లుగా నల్లతామర, ఆకు ముడత విపరీతంగా సోకుతుది. ఏ విధంగా అయినా పంటలను కాపాడుకో వటానికి రైతులు పురుగు మందులపై ఆధారపడు తున్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ పిచికారి మందులు కొనుగోలు చేసి అప్పులు పాలవుతున్నారు. ఒక సంస్థకు చెందిన మందు 34 మిల్లిమీటర్లు రూ.1653. ఎంఆర్‌పి ధర ఉండగా, ప్రస్థుతం రూ.2250 పెంచింది. బ్లాక్ మార్కెట్‌లో రూ.3500 వరకు అమ్ముతున్నారు. మిరప పంట పూత దశలో ఉన్నప్పుడు పత్రహరితాన్ని పూర్తిగా నల్లనల్లి పురుగు తినోస్థోంది. దీని వల్ల అత్యదిక శాతం మిరప పంటలు దెబ్బతింటున్నాయి. ఆకు ముడత వైరస్, నల్లతామర, కూడా మరో వైపు పంటలపై దాడి చేస్తున్నాయి. జిల్లాలో గంపలగూడెం సహా పలు మండలాల్లో ఈ ఏడాది మిర్చి పంటకు నష్టం వాటిల్లింది. రైతుల ఆవసరాలను ఆసరా చేసుకుని గుంటూరులో నకిలీ మందులు సైతం తయారు చేస్తూ జిల్లాలో అమ్ముతున్నట్లు సమాచారం. గుంటూరులో తయారు చేసి ఆగిరిపల్లి కేంద్రంగా అమ్ముతున్నట్లు తెలిసింది. అక్కడి నుండి ఎన్‌టిఆర్,కృష్ణాజిల్లాలో కొంత మంది రైతులకు ఎద్దఎత్తున పిచికారి మందులను అంటగ డుతున్నారు. ఈ విషయంపై ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు విజయభారతి మాట్లాడుతూ మిర్చిలో నల్లతామర నివారణకు వినియోగించే పిచికారి మందును కృత్రిక కొరత లేకుండా, అధిక ధరలు విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రత్యేక స్కాడ్ బృందం ఏర్పాటుచేసి పురుగులు, ఎరువులు దురకాణాలను తనిఖీ చేస్తున్నామని, రైతులుకూడా సహకరించాలని కోరారు.

చిరంజీవిగా నిలిచి ఉండేది వేమన మాత్రమే

ప్రజాశక్తి - గుడివాడ

తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం వేమన ప్రజల నాలుకలపై చిరంజీవిగా నిలిచి ఉంటాడని విశ్రాంత తెలుగు అధ్యాపకులు వి.రాఘవాచార్యులు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో 'వేమన సాహిత్యం –



వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

సమాజం పై ప్రభావం' అనే అంశంపై జరిగిన సదస్సుకు సురేంద్ర అధ్యక్షత వహించారు. సాహితీ స్రవంతి గుడివాడ కార్యదర్శి జి.మాల్యాద్రి మాట్లాడుతూ వేమన మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేసిన కారణంగా వ్యతిరేకులు ఆయనపై దుష్ప్రచారం చేశారన్నారు. ఆయన కుల,మతాల కుమ్ములాటలో కునారిల్లుతున్న ఆనాటి సమాజాన్ని మేల్కొలిపిన ధీశాలిగా పేర్కొన్నారు. తొలుత రంగస్థలం దర్శకులు వై.కోటేశ్వరరావు వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు అధ్యక్ష, కార్యదర్శులు టి.నాగేశ్వరరావు, పీటర్, గుడివాడ శాఖ సహాయ కార్యదర్శి ఎస్ శ్రీ కుమార్ , వెంకటేశ్వరరావు మణిమిత్ర, ఎస్ వి సుబ్రహ్మణ్యం, ఎన్.మురళీకృష్ణారెడ్డి, పి.రజని తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి కోదూరు

కోదూరు గ్రామపంచాయతీ, విజయవాడ సెంటిని హాస్పిటల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కోదూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 10 నుంచి నుంచి 5 సాయంత్రం వరకు గుండెకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోదూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నా పైనీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బిపి, షుగర్, ఈసీజీ, టిడి ఎకో పరీక్షలను ఉచితంగా సీనియర్ వైద్యులు చేశారు. విజయవాడ సెంటినీ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ కాగ్ గీతా చంద్, మిత్రబృందం వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ ఇంకొల్లు మురళి, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించొచ్చునని వివరించారు.



విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి: ఎస్ఎఫ్ఐ

యూనివర్శిటీ ప్రాంగణంలోనే హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా)

విద్యుద్ఘాతంలో గాయపడిన విద్యార్థినులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ షాకుతో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణా యూనివర్సిటీ విద్యార్థినిలు పావని, మెర్సీలత లను ఆదివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, కృష్ణాజిల్లా అధ్యక్షులు సుఖేష్, కార్యదర్శి సమరం పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులకు హాస్టల్ లేకపోవడంతో రూములు అద్దెకు తీసుకొని క్లాసులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు సరైన భద్రత లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ క్యాంపస్‌లో కడుతున్న హాస్టల్ భవనాలను పూర్తి చేసి విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించి వసతి గృహం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులకు ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో యూనివర్సిటీ అధికారులు సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ప్రభుత్వం గాయపడిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గాయ పడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పించాలని ప్రశ్నిస్తే యూనివర్సిటీ వీసి రామ్మోహన్‌రావు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం యూనివర్సిటీ క్యాంపస్‌లో కడుతున్న హాస్టల్ భవనాలను పూర్తిచేసి విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏం.సోమేశ్వరరావు కృష్ణాజిల్లా అధ్యక్షులు, సుఖేష్, కార్యదర్శి సమరం తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ, రోడ్లు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి సమస్యలు స్వాగతం పలికాయి.ఆదివారం మండల పరిధిలోని వెలివోలులో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. దళితుల శ్మశాన వాటికకు భూమి కేటాయించాలనీ, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి పరచాలని, అధ్వానంగా తయారైన అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని తదితర సమస్యలను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. నివేశన స్థలాలకు పట్టాలిచ్చారనీ, భూములు ఇవ్వలేదని ఆయన నిలదీశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నివేశ స్థలాల వ్యవహారం కోర్టులో ఉన్నందున ఆలస్యమవుతోందన్నారు. రమేష్‌బాబు మాట్లాడుతూ పవన్ బస్సు యాత్రకు చంద్రబాబు జెండా ఊపలేదన్నారు. లోకేష్ పాదయాత్ర. పవన్ బస్సు యాత్ర ఎవరెన్ని యాత్రలు చేసినా మళ్లీ ఈ రాష్ట్రానికి కాబోయే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. యార్లగడ్డ గ్రామ సచివాలయం పరిధిలోని వెలువోలులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే రమేష్ బాబు బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో 200ల ఇళ్లకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ప్రతి గ్రామంలో పేదల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేస్తామని తెలిపారు. జగన్మోహనరెడ్డిని ఓడించాలనే కుట్రతో చంద్రబాబు, పవన్ కలిసి చేస్తున్న కుట్రలు సాగబోవన్నారు. చంద్రబాబు, పవన్ కలిసి చేస్తున్న ఏ ఒక్క ప్రయత్నం కూడా సఫలం కావట్లేదన్నారు. పేదల ఆశీస్సులు, అండదండలతో మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అవుతారన్నారు. గతం కంటే ఎక్కువగా సీట్లు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ నాయకులు వేములమడ సతీష్, వేముల శ్రీనివాసరావు. గ్రామ కన్వీనర్ కుంపటి గంగాధరరావు. తుమ్మల వెంకటేశ్వరరావు, బొందలపాటి లక్ష్మి, కుటుంబరావు, మద్దాల వీరాస్వామి. జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ అర్షద్, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

ప్రభుత్వ పథకాలపై ప్రచారానికి ప్రాధాన్యత

వైసిపి పమిడిముక్కల మండల సోషల్ మీడియా కన్వీనర్ కొడమంచిలి మహేష్

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించటానికి తాము నిరంతరం కృషి చేస్తామని వైసిపి పమిడిముక్కల మండల సోషల్ మీడియా కన్వీనర్, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నవరత్న పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా తనను నియమించినందుకు పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చివేశారన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేసును వెంకటరమణకుమారి, మండల అధికారుల సహాయ సహకారాలతో సోషల్ మీడియా ద్వారా సంక్షేమ పథకాలపై అధిక ప్రచారం చేయిస్తామన్నారు. సోషల్ మీడియా కో కన్వీనర్లుగా మేడూరు గ్రామ వైసిపి నాయకులు పోలిమెట్ల వంశీకృష్ణ, తాండికి గ్రామానికి చెందిన కూచిపూడి రాంబాబు, మంటాడ, రెడ్డిపాలేనికి కంబపు లక్ష్మయ్య,, మేడూరుకు చెందిన మట్టా మహేష్ నియమితులయ్యారని తెలిపారు



అభినందిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమని పిఎసిఎస్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన పెదపాడుపూడి సొసైటీ బ్యాంకు వద్ద అట్లూరి రామ్మోహన్, అట్లూరి మల్లికార్జునరావు జ్ఞాపకార్థం మనుమడు గుడపాటి మౌనిష్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

శిబిరం నిర్వహించారు. ఆర్మ మిల్టి స్పె పాలిట హాస్పిటల్ గుడివాడ, వంశీ హార్ట్ కేర్ విజయవాడ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో షుగర్, బిపి, థైరాయిడ్, కీళ్లవాతం, జ్వరం ఊపిరితిత్తులు, గుండె సమస్యలపై శిబిరంలో 225 మందిని పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.అజయ్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ వ్యాధి నిపుణులు డాక్టర్ కె రోహిణి వైద్య పరీక్షలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, మాజీ నీటి సంఘ అధ్యక్షుడు పునుకొల్లు శివరామకృష్ణ ప్రసాద్, చెరుకూరి మల్లికార్జునరావు, చప్పిడి కిషోర్, ఎంపీటీసీ వేమూరి మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ : హరిబాబు

సంపద అంతా అదాని, అంబానీలు చేతుల్లోకి వెళ్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 2023 ఏప్రియల్ 5న లక్షలాదిమందితో దేశ రాజధాని ఢిల్లీలో మహా సంఘర్షణ (కార్మిక, కర్షకుల) ర్యాలీని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టకపోతే దేశ భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రఘు మాట్లాడుతూ అనంతరం జిల్లా, మండల స్థాయిలో సద్సులు నిర్వహించి గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికి ఈ సందేశం తీసుకెళ్లాలన్నారు. ఏప్రిల్ 5న లక్షలాది మందితో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మహా ప్రదర్శన, నిరసనసభ జరుగుతుందన్నారు. ఈ సదస్సులో కృష్ణాజిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిల్లర్ల అవకతవకలపై నిరంతర పర్యవేక్షణ

జరిగింది. ఒక్కొక్క రైస్ మిల్లు సామర్థ్యం, అవిచ్చిన బ్యాంక్ గ్యారెంటీ ఆధారంగా ధాన్యం తరలించి, స్టాక్ పెట్టడం, మిల్లింగ్ చేయించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ మార్చి చివరి నాటికి పూర్తి అవుతుంది.

ప్రశ్న: మిల్లర్ల అవకతవకల నివారణకు తీసుకున్న చర్యలు ఏమిటి?

జవాబు: మిల్లర్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదు. మిల్లుల్లో నిల్వ చేసిన ధాన్యంలో అక్రమాలు జరగకుండా ఉండేందుకు సివిల్ సప్లై రాష్ట్ర హెడ్డాఫీసుకు సంబంధించిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుంది. మిల్లుల్లోని ధాన్యం వద్ద సిసి కెమెరాలు అమర్చి, వాటి నుంచి సివిల్ సప్లై హెడ్డాఫీసు కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షణ, నియంత్రణ చేయడం జరుగుతుంది.

ప్రశ్న: రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయించిన తరువాత నాణ్యమైన బియ్యం సేకరించడానికి ఉపయోగించే పద్ధతి ఏమిటి?

జవాబు: నాణ్యమైన బియ్యం సేకరణకు రైస్ ఏజ్ టెస్ట్ (ర్యాట్) విధానాన్ని అనుసరిస్తాం. దీని వల్ల రైస్ క్వాలిటీ నిర్ధారణ జరుగుతుంది. ఈ పద్ధతి ద్వారా మిల్లర్లు అవకతవకలకు పాల్పడటానికి వీలుండదు. నాసిరకమైన బియ్యం ప్రభుత్వానికి ఇవ్వడానికి అవకాశం ఉండదు. నిల్వ చేసిన ధాన్యంలో కానీ, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యంలో కానీ ఏ విధమైన అవకతవకలకు పాల్పడినట్లయితే మిల్లర్ల వద్ద నుంచి ముందుస్తుగా తీసుకున్న బ్యాంక్ గ్యారెంటీ డబ్బు నుంచి మినహాయించుకునే అవకాశం ఉంటుంది.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని మిల్లుల వద్ద నుంచి మర ఆడిస్తున్నారు, వాటికి బ్యాంక్ గ్యారెంటీ మొత్తం ఎంత? వారిచ్చిందెంత?

జవాబు: ఎన్‌టిఆర్ జిల్లాలో 20 రైస్ మిల్లులు మాత్రమే చెప్పుకో దగినవి ఉన్నాయి. తిరువూరు నాలుగు, మైలవరం చుట్టూతా ఐదు , ఇబ్రహీంపట్నం లోకల్ రెండు, రూరల్ మూడు, జగ్గయ్యపేట నాలుగు, ఎనికేపాడు ఒకటి, పి నైనవరం రెండు, కంచికచర్ల ఒకటి రైస్ మిల్లులు ఉన్నాయి. మన అవసరానికనుగుణంగా సరైన మిల్లులు అందుబాటులో లేక, ఉన్న అరకొర మిల్లులతోనే సరి చేసుకోక తప్పడం లేదు. తక్కువ సామర్థ్యం కావడంతో మిల్లులన్నీ పూర్తి స్థాయిలో బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వలేకపోయాయి.

ప్రశ్న: సేకరించిన ధాన్యాన్ని మొత్తాన్ని మర ఆడించడానికి రైస్ మిల్లులకు చార్జీ రూపంలో ఇస్తున్న దెంత?

జవాబు: క్వింటాకు రూ. 110 చొప్పున ధాన్యం మొత్తాన్ని మర ఆడించినందుకు రూ. 136 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఈ ఏడాది జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యం ఎంత? ఇప్పటి వరకు ఎంత చేశారు?

జవాబు: లక్షా 24 వేల మెట్రిక్ టన్నుల ధన్యాం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు ఒక లక్షా 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం. మొత్తం ధాన్యం సేకరించి మిల్లుకు ఆడిస్తే 83 వేల మెట్రిక్ టన్నుల రైస్ వస్తుంది.

ప్రశ్న: ఎంత మంది రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించారు, ఎంత డబ్బు చెల్లించారు?

జవాబు: జిల్లాలోని 13,716 మంది రైతుల వద్ద నుంచి సేకరించిన ఒక లక్షా 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి ఇప్పటి వరకు రూ. 91.95 కోట్లు రైతులకు చెల్లింపులు జరగగా, ఇంకా రూ. 127.82 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది.

ప్రశ్న: గ్రేడ్-ఎ రకం ఎంత? సాధారణ రకంనకు ఎంత చెల్లించారు?

జవాబు: గ్రేడ్-ఎ రకానికి రూ.2060 చెల్లించగా, సాధారణ రకానికి రూ. 2040 చెల్లించాం. ఎంటియు 1061, 1262, 1318 రకాలను ముఖ్యంగా కొన్నాం.

ఉత్సాహంగా షార్ట్ ఫిలిం కాంటెస్ట్



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్


ప్రతిభ కలిగిన వారిని ప్రోత్సహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మధు ఫిలిం స్టూడియోస్, మా ఏపి ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023 పోటీలు నిర్వహించడం ముదావహమని ప్రముఖ దర్శకులు కస్తూరి శ్రీనివాస్, ఎం.వి.రఘు, సంగీత దర్శకులు సాకేత్ సాయిరాం అన్నారు. హ్యాపీ రిసార్ట్సులో ఆదివారం జరిగిన షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023 కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం బాలీవుడ్ నటీమణులు అంకితా బ్రహ్మ, యుక్తా రక్షిత్‌లు పాల్గొని మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ అంటే ఒక యూనిటీ అని ప్రపంచ దేశాలు మన భారతీయత సాంకేతిక పరిజానంతో కూడిన చిత్రాలను ఎంతగానో ప్రోత్పహిస్తున్నారని తెలిపారు. చిన్న దర్శకులు నుండి పెద్ద దర్శకులు దాకా ప్రతి ఒక్కరిలో ఓక క్రియేటీవీటి, నూతన కథాంశము ఉంటేనే ఆ కథ ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఈ తరహా లఘు చిత్రాల పోటీలను తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తాము ముఖ్య అతిథులుగా రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అంబటి మధుమోహన్ కృష్ణ మాట్లాడుతూ షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023 పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించిందన్నారు. ఎంట్రీలలో టెక్నికల్ వ్యాల్యూ మరియు కథాంశంతో పాటు ప్రతిభ కలిగిన అందరినీ ఎంపిక చేశామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో త్వరలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రతిభ కలిగిన వారందరినీ అభినందిస్తూ వారు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాభిమానం కలిగిన తనకు చిత్రాలు అంటే ఎంతో ఇష్టమని ఇటువంటి కళాత్మకమైన చిత్రాలను ప్రోత్సహించడం ద్వారా వారిలో సామర్థ్య నైపుణ్యం బయటకు వస్తుందని పేర్కొన్నారు.

న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు, సినీ విమర్శకులు ప్రముఖ మేధావులచే చిత్రాల ప్రదర్శన అనంతరం న్యాయ నిర్ణేతల తుది నిర్ణయం మేరకు విజేతలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపిక కాని వారంతా కూడా నిరాశ చెందకుండా భవిష్యత్తులో మంచి కాన్సెప్ట్, క్రియేటీవీటి ఉన్న చిత్రాలను నిర్మించాలని కోరారు. మొదటి బెస్ట్ షార్ట్ ఫిలిం గా ఐ వాంట్ హాలిడే, రెండో బెస్ట్ షార్ట్ ఫిలిం గా హగ్, మూడో బెస్ట్ ఫిలింగా మా నాన్న ఆల్కహాలిక్ నిలిచాయి. బెస్ట్ డైరెక్టర్ - ఐ వాంట్ హాలిడే, బెస్ట్ మ్యూజిక్ - హగ్, బెస్ట్ డిఒపి స్వేఛ్ఛ, బెస్ట్ యాక్టర్ - రామ స్వామి (పశువు), బెస్ట్ యాక్ట్రెస్ - స్రవంతి (పశువు), స్పెషల్ అప్రీసియేషన్ అవార్డు ఫర్ చైల్డ్ ఆర్టిస్ట్ పి.సాయి హర్షిన్ (చైల్డ్ బెగ్గర్)కు లభించాయి. ఈ సందర్భంగా విజేతలకు గౌరవ అతిథులుగా విచ్చేసి బాలివుడ్ నటీమణులు అంకితా బ్రహ్మ, యుక్తా రక్షిత్ చేతులు మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు ఆదివారం పెద్దఎత్తున యాత్రికులు తరలివచ్చారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం ఇతర సేవలోల యాత్రికులు విశేషంగా పాల్గొన్నారు. మహా మండపంలోని ఏడో అంతస్తులో ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రతి అంతస్తులో యాత్రికులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, క్యూలైన్ల వద్ద ఎప్పటికప్పుడు శుభ్రత

యాత్రికుల సమస్యలను తెలుసుకుంటున్న ఆలయ చైర్మన్ కర్నాటి





ఉండేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవి, చింతా సింహాచలం, చింక శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ పాలకమండలి చైర్మన్ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఉమ్రా యాత్ర బస్సు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పవిత్ర ఉమ్రా యాత్రకు సుమారు వందమందితో కూడిన మక్కా యాత్రికుల బస్సు పశ్చిమ నియోజకవర్గంలోని పంజా సెంటర్ నుండి మీరజ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్సు యాత్రను తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ జెండా వూపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ జీవితంలో పవిత్ర ఉమ్రా యాత్ర చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆ దేవదేవుడి దీవెనలు పొందాలంటే అల్లా యొక్క కప మన కుటుంబాల మీద ఉండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షులు అమానుల్లా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు ఎస్‌కె.హబీబ్, ఉపాధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, అమ్రిన్, వసీమ్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

మనిషిగా పుట్టినందుకు పదిమందికి ఉపయోగపడితేనే జీవితానికి సార్ధకత ఉంటుందని ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం గన్నవరం ఆగిరిపల్లి రోడ్డులోని రామారావు టీ స్టాల్ వద్ద వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్క పెరిగి చెట్టుగా మారిన తర్వాత సమాజంలో ఎంతో


మొక్కలు నాటుతున్న వెంకటేశ్వరరావు

మందికి ఉపయోగపడుతుందన్నారు. మనిషి కూడా దానిని ఆదర్శంగా తీసుకుని పేదవారికి సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాస్తి ప్రసాద్, రామారావు, బెజవాడ వాసు, గాంధీ పాల్గొన్నారు. గన్నవరం మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దళితవాడలో మొక్కలు నాటారు. మత్స్య సహకార సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల సురేష్ మాట్లాడారు. మత్స్య సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ నిడమర్తి రామరావు, సెక్రటరీ జ్యోతి రంగారావు, డైరెక్టర్లు నల్లమోతు ఆశీర్వాదం, తిరివిధి మునేష్, మోటుపల్లి సుబ్బారావు, సోడాబర్తిన రంగారావు, తోమంద్రు శ్రీనివాసరావు, తిరివిధి బిక్షాలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ పాలన అవినీతిమయం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ పాలన అవినీతిమయమని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోనిగురజాడ



నిరసనలో పాల్గొన్న వర్ల కుమార్‌రాజా

గ్రామంలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ పాలనలో నియంతృత్వ ధోరణి పెరిగిందన్నారు. గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉన్నా ఆధునీకరణకు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీధర్, గురజాడ టిడిపి కార్యదర్శి కాంద్రు అంజయ్య, జక్కా శ్రీనివాసరావు, కుమ్మర రామారావు, యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, మొత్తార్, అజిత్ బేగ్, జన్ను మురళి, రమణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సోషల్ మీడియా కన్వీనర్లు నియామకం

ప్రజాశక్తి-గన్నవరం

వైసిపి సోషల్ మీడియా గన్నవరం నియోజకవర్గ కన్వీనర్‌గా మెండే సుధాకర్, కో కన్వీనర్లుగా కొల్లి సుబ్రహ్మణ్యం, ఎ.అశోక్ కుమార్, ఎం.నరేష్, బండ్లమూడి ఆంజనేయ ప్రసాద్‌లను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు ఇచ్చింది. గన్నవరం మండలం సోషల్ మీడియా కన్వీనర్‌గా పల్లి వీరయ్య, కో కన్వీనర్లుగా దేవరపల్లి విజయ్ రామ్, తోట నవీన్ , షేక్ సలాం, బి.కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ సోషల్ మీడియా విభాగం కన్వీనర్లుగా నియమించిన పార్టీ అధినేత వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతమయ్యేలా కృషిచేస్తామన్నారు.



పేదలకు ఆధునిక వైద్యం చేరువ కావాలి

మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు)

పేదలకు ఆధునిక వైద్యం చేరువ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. ఆదివారం ఉంగుటూరు మండలం ఆత్కూరు లోని స్వర్ణభారత్ ట్రస్ట్ – విజయవాడ రమేష్ హాస్పటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చాప్టర్ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో పేదరికం ఇంకా పెరగడం వల్ల ఆధునిక వైద్యం అందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో వైద్య విస్తరణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం సామాజిక సేవను కలిగి ఉంటే కొంతమందికైనా వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. తమ ట్రస్టు ద్వారా ఎంతోమందికి వైద్య సహాయం అందేలా చూస్తున్నట్లు చెప్పారు. పేదలకు ఉపయోగకరమైన ఈ కార్యక్రమానికి సహకారం అందించిన డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ వారికి, వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు.


మాట్లాడుతున్న నాయకులు

పట్టాభి మెమోరియల్ భవనాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మహనీయుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరు చిరస్థాయిగా నిలిచేలా జిల్లా కలెక్టర్ మచిలీపట్నంలో మెమోరియల్ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించితే పాలకులు ఎందుకు అడ్డు పెడుతున్నారో అర్థం కావడం లేదని పలువురు బ్రాహ్మణ ప్రముఖులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం బ్రాహ్మణ సంఘం సమావేశం మచిలీపట్నంలో నిర్వహించారు, ఈ సందర్భంగా హిందూ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ ఏ ఆర్ కె మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణులు అనేక రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలపై పోరాడే విధంగా బ్రాహ్మణ యువత ముందుకు రావాలన్నారు. జిల్లా కోర్టు సెంటర్ లోని పట్టాభి మెమోరియల్ కు మచిలీపట్నం నగరపాలక సంస్థ లో కౌన్సిల్ తీర్మానం చేసి వెంటనే పనులు ప్రారంభించక పోతే రాష్ట్రంలోని బ్రాహ్మణ సంఘాలు అన్నింటిని కలుపుకుంటూ ఉద్యమిసామన్నారు. బ్రాహ్మణ సంఘం ప్రముఖులు జమ్మలమడక సేతురామయ్య, వేమూరి రామకృష్ణారావు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, కే. రాధాకృష్ణమూర్తి, యం. కామ శాస్త్రి, వి. వి. శైలజ, వింజమూరి శివరాం, మొపర్తి సుబ్రమణ్యం, పి.వి. ఫణి కుమార్, కె. చంద్రశేఖర్, కె.ఎస్ రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీల సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా : గంగయ్య

కోడూరు : క్రియాశీల సభ్యత్వలతో కార్యకర్తలకు భరోసా ఉంటుందని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్తలకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తోందన్నారు. కార్యకర్తల కోసం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సభ్యత్వాలతో రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారన్నారు. రూ.500 కార్యకర్తలు చెల్లిస్తే మిగతా నగదును పవన్ కళ్యాణ్ చెల్లిస్తున్నారని ఆయన అన్నారు. కోడూరు మండల వ్యాప్తంగా గత ఏడాది 800 మంది పైగా క్రియాశీల సభ్యత్వాలు ఉన్నాయని ఈ ఏడాది వాటిని 1500 వరకు నమోదు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. క్రియాశీలక సభ్యత్వాలకు సంబంధించి 22 మంది వాలంటీర్లు కు ఇవ్వడం జరిగిందని, వారందరి ద్వారా ప్రతి కార్యకర్త కూడా సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కొండవీటి సునీత మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కూడా క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని ఆమె కోరారు.


సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖరరావు, జరుగు ఆదినారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కోట విజయబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బాసు శివప్రసాద్, పార్టీ నేతలు కోట రాంబాబు, మేడ పిచ్చయ్య, అప్పికట్ల వినోద్, సజ్జ మల్లికార్జునరావు, బండే గోపాలకృష్ణ, కోలా సాంబశివరావు, అప్పికట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

కంకిపాడు : దేవినేని ఆర్మీ లయన్, ఇంజనీర్ రావి సురేష్ బాబు ఆధ్వర్యంలో పెనమలూరు మండలం వణుకూరులో గుమ్మడి. కృష్ణారావు సతీమణి భాగ్యలక్ష్మికి నిత్యావసర సరుకులు, పాలు, గుడ్లు, బియ్యం, కూరగాయలు, బిస్కెట్లు అందజేశారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రతినిధులు

కొమ్మినేని శ్రీనివాసరావు, సుంకర. రమేష్ చేతులు మీదగా అందజేశారు. ఆర్.శ్రీహరిరావుకి చెందిన రూ.70 విలువల గల ఐదు ఎకరాలు గడ్డివాము కాలిపోయింది. గ్రామంలోని మన్నే. దుర్గాభవాని, చెన్నుపాటి.కనకదుర్గ, ఉప్పులూరు గ్రామానికి చెందిన కనగాల సుబ్బారావులు పరామర్శించి బాధితురాలికి ధైర్యాన్ని చెప్పారు. లయన్ ఇంజనీర్ రావి సురేష్ బాబు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాల ప్రజాసేవ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఎంతో మంది విద్యార్థులు, వృద్ధులు, వితంతులకు ఆర్థిక సహాయం చేశానన్నారు. ఈ కార్యక్రమంలో4వ వారు మెంబర్ రావి. సుజాత,గ్రామ తెలుగుయువత అధ్యక్షులు రావి.రాజేష్, కాసరనేని. మురళి,రావి.వసంత రావు,రావి. శ్రీనివాసరావు(వాసు)సజ్జ.నాని, పర్వతనేని. లక్ష్మీనారాయణ,పిడికిటి. శ్రీనివాసరావు,రావి. వెంకటేశ్వరరావు,లయన్స్ క్లబ్ విజయవాడ రూరల్ అధ్యక్షులు జాస్తి. శ్రీనివాసరావు,సెక్రటరీ. కోమటి. కిరణ్ కుమార్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి

అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి జనసేన పార్టీ చేయూతనిచ్చారు. మండల పరిధిలోని వెలువోలులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బొల్లా శ్రీనివాసరావు కుటుంబానికి


నగదు అందజేస్తున్న నాయకులు

ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ నిత్యావసర వస్తువులు, రూ.2000 నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చాగంటి విమల కృష్ణ, కార్యదర్శి కొడాలి సుబ్బారావు, చల్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల ప్రసాద్, గ్రామ అధ్యక్షుడు కోనేరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండల పరిధి వేమవరంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం యాత్రికులు పెద్దఎత్తున తరలివచ్చారు. అమ్మవారిని సుమారు 15 వేల మంది దర్శనం చేసుకుని పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.









విద్యార్థులతో మాట్లాడుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు





సందడిగా పుస్తక మహోత్సవం

నేడు పుస్తక ప్రియుల పాదయాత్ర

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవం ఆదివారం పుస్తక ప్రియులు, సందర్శకులతో కళకళలాడింది. ఆదివారం కావడంతో పుస్తక మహోత్సవం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. విద్యార్థులు, మహిళలు, చిన్నారులు ఎవరిక వారు తమకు కావాల్సిన పుస్తకాలు కోసం వివిధ స్టాల్స్‌ను సందర్శిస్తూ ఉల్లాసంగా గడిపారు. పుస్తక మహోత్సవంలో ఈసారి ఎక్కువగా చిన్న పిల్లలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కువగా ఉండటంతో చిన్నారులు పుస్తక మహోత్సవంలో సరదాగా గడిపారు. అలాగే చిన్నారులకు సంబంధించి వివిధ పోటీలను నిర్వహించే ప్రతిభా వేదికపై వివిధ పోటీలు నిర్వహించడంతో అక్కడ కూడా చిన్నారులు ఎక్కువ సంఖ్యలో కనిపించారు. ఈ నెల 19వ తేదీ వరకు పుస్తక మహోత్సవం ఉంటుందని నిర్వాహకులు ప్రకటించారు.

నేడు పుస్తక ప్రియుల పాదయాత్ర

పుస్తక మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం పుస్తక ప్రియుల పాదయాత్ర జరుగనుంది. సాయంత్రం నాలుగు గంటలకు పుస్తక ప్రియుల పాదయాత్ర మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియం వద్ద నుండి ప్రారంభమై బెంజిసర్కిల్ మీదుగా తిరిగి పుస్తక మహోత్సవం ప్రాంగణం వరకు జరుగుతుంది. ఈ పాదయాత్రను స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్‌కుమార్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.శిసోడియా పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు పుస్తక మహోత్సవంలో జరిగే సభకు ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ పాల్గొంటారు. అనంతరం అనువాద సాహిత్యంపై సదస్సుకు వక్తలుగా ప్రముఖ కవి సాహితీవేత్త వాడ్రేవు చినవీరభద్రుడు, నవపాలపిట్ట ఎడిటర్ గుడిపాటి పాల్గొంటారు.



సాగర్ మిత్ర జర్నలిస్టు పురస్కారం అందుకుంటున్న ప్రముఖ జర్నలిస్టు తులసిచందు



పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ: 'పగిలిన మంచినీటి వాటర్ పైప్‌లైన్...రోడ్డుపై నీటి ప్రవాహం- బారికేడ్లు పెట్టి వదిలేసిన



వైనం" అనే అంశంపై ప్రజాశక్తిలో ఆదివారం వచ్చిన వార్తకు స్పందన వచ్చింది. ఆయా శాఖలకు చెందిన అధికారులు ఆదివారం ఉదయం రంగంలోకి దిగి పగిలిపోయిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఔట్ గేటు ఎదురు ప్రధాన రహదారి కూడలిలో భూగర్భంలో పగిలిపోయిన మంచినీటి పైప్‌లైన్ ప్రాంతంలో ప్రొక్లైన్ సాయంతో తొవ్వేసి, పైప్‌లైన్‌కు మరమ్మత్తు పనులు చేశారు. అటు విఎంసి అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు విచ్చేసి పైప్‌లైన్‌కు మరమ్మతు పనులు చేయడంతోపాటు రహదారికి మరమ్మతు పనులు చేశారు. ఈ వర్క్ జరిగినంత సేపు ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో ఉండి పర్యవేక్షించారు.

వాలంటైన్స్ డేకు ప్లాటినమ్ ఆభరణాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వాలంటైన్స్ డే సందర్భంగా ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లతో వేడుకలను జరుపుకునేందుకు ప్లాటినమ్ ఆభరణాలు అందిస్తున్నట్లు ప్లాటినమ్ షోరూమ్ నిర్వాహకులు రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యువత కోసం ప్రత్యేకంగా ప్లాటినమ్ ఆభరణాలను అన్ని ప్లాటినమ్ షోరూమ్‌ల వద్ద ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మెటల్ ఆఫ్ లవ్ పేరుతో తెల్లని లోహం అయిన ప్లాటినం ఆభరణాల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. ఈవాలంటైన్స్ డే సందర్భంగా సరికొత్తగా డిజైన్లతో రూపొందించామని వాటిని ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో లేదా అన్ని ఆభరణాల షోరూమ్ నందు పొందవచ్చని తెలిపారు.

పోస్టర్ల కేసులో టిడిపి నాయకుల అరెస్ట్



పోలీస్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వాల్‌పోస్టర్లను అంటించారన్న ఫిర్యాదులతో పలువురు టిడిపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో టిడిపి నాయకులు ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. దీంతో అరెస్టు చేసిన వారికి 41ఎ నోటీసులు ఇచ్చి పోలీసులు విడుదలచేశారు. ఇటీవల టిడిపి రూపొందించిన 'ఒక్క ఛాన్స్ అయిపోయింది మరో ఛాన్స్ లేనేలేదు' వాల్ పోస్టర్లను స్థానిక శాసనసభ్యుడు వెలంపల్లి శ్రీనివాస్ నివాస ప్రాంతానికి చుట్టుపక్కల 52వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ఆళ్ల నాగమోహనరావు, ప్రధాన కార్యదర్శి గోలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంటించారు. దీనిపై వైసీపీ నాయకులు ఫిర్యాదు చేయటంతో వన్‌టౌన్ ఇంఛార్జి సిఐ ఆధ్వర్యంలో పోలీసులు ఆళ్ల మోహనరావు, గోలి శ్రీనివాసరావుల మీద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. దీంతో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు లింగమనేని శివరామ ప్రసాద్, నాయకులు ఎంఎస్.బేగ్, నియోజకవర్గ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని అక్రమ కేసు బనాయించి అణగదొక్కాలని చూస్తే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. దీంతో స్టేట్ మెంట్ నమోదు చేసి 41ఎ నోటీసులు ఇచ్చి వ్యక్తిగత పూచీలమీద ఇద్దరినీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకష్ణ, సోలంకి రాజేంద్ర కుమార్, అమానుల్ల, బూర కనకారావు, బెవర సాయి సుధాకర్, దూది బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మలబార్‌లో ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించినట్లు ఎం.జి.రోడ్డు షోరూమ్ హెడ్ నిఖిల్ చంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శన ఈ నెల 19వ తేదీ వరకు జరుగుతుందని, ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతిరత్నాభరణాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో ఉంటాయన్నారు. 22 క్యారెట్ల పాత బంగారం మార్పిడిపై జీరో శాతం తగ్గింపు పొందవచ్చన్నారు. బిఐఎస్ హాల్‌మార్కుతో ధ్రువీకరించబడిన స్వచ్ఛమైన బంగారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలను నిర్వహించి ఆభరణాలు అందించనున్నట్లు తెలిపారు. అన్ని రకాలైన ఆభరణాలు షోరూమ్‌లో ఉంటాయన్నారు.



జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వన్‌టౌన్

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం 48వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం ఆంజనేయ వాగు సెంటర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయవాడ నగర జనసేన అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో జనసేన ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. కాగా ఈ సభ్యత్వ నమోదులో ధార్మికమండలి సభ్యులు తమ్మిన రఘుబాబు, ఉపాధ్యక్షులు మరుపిల్ల సింహాచలం, ప్రధాన కార్యదర్శులు దిండి దుర్గారావు, దాసిన జగదీష్, నోచర్ల పవన్ కళ్యాణ్, కార్యదర్శిలు ఆవుల ఆనంద్, పిల్లా నాగరాజు, కొరగంజి సాంబ పాల్గొన్నారు.

మెడికల్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్

పేదలకు మందుల ఖరీదులో రాయితీ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పోతిన వరప్రకాష్ కోరారు. ఆదివారం నెహ్రూ బొమ్మ సెంటర్లో విజయ దుర్గ మెడికల్ స్టోర్స్‌ను ప్రారంభించారు. పోతిన వరప్రకాష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా పేద మధ్య తరగతి వర్గానికి చెందిన ప్రజలు ఉన్నారు కాబట్టి రేట్లపైన కొంత మినహాయింపు ఇచ్చి అమ్మకాలు సాగించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పొట్నూరు రాజా పాల్గొన్నారు.